# నకిరేకల్‌లో చోరీకి పాల్పడ్డ నిందితుల అరెస్టు




**నీలగిరి-నవభూమి :**ఈ నెల 17న నల్లగొండ జిల్లా నకిరేకల్‌లోని వీటి కాలనీలో ఇంట్లో ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలిపై దాడి చేసి చోరీకి పాల్పడిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి మూడు తులాల బంగారు చైన్, నాలుగు రోల్డ్ గాజులు, మూడు సెల్‌ఫోన్లు, హొండా యాక్టీవాను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. కేసు వివరాలను నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నకిరేకల్ పట్టణంలోని వీటీ కాలనీలో ఒంటిరిగా ఉంటున్న నాగులంచ లక్ష్మమ్మ ఇంటికి గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఇళ్లు అద్దెకు రావాలని అడిగారు. గదులు లేవని చెప్పడంతో మంచినీరు కావాలని అడిగారు. వృద్ధురాలు ఇంట్లోకి వెళ్లగా ఆమె వెంట లోపలికి చొరబడి గదిలోని దుప్పటిని చింపి దానితో ఆమె నోరు, కాళ్లు, చేతులు కట్టేసి పిడిగుద్దులు గుద్దారు. ఆమె ఒంటిపైన ఉన్న మూడు తులాల బంగారు గొలుసు, నాలుగు రోల్డ్ గాజులు తీసుకుని పరారయ్యారు.దీనిపై పోలీసులు మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఆదివారం నిందితులను పట్టుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన సత్యారం కృష్ణ, మామిడి బాలకృష్ణగా గుర్తించారు. నకిరేకల్‌కు చెందిన మల్లం నర్సింహ్మా, మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ముష్టి వెంకటేశ్వర్లు మొత్తం నలుగురు కలిసి వృద్ధురాలి ఇంట్లో దొంగతనం చేశారు. వీరిలో మల్లం నర్సింహ్మా పరారీలో ఉన్నాడు. సత్యారం కృష్ణపై 31, మామిడి బాలకృష్ణపై 13, ముష్టి వెంకటేశ్వర్లుపై ఒక దొంగతనం కేసు ఉన్నట్లు డీఎస్పీ వెల్లడించారు.

## ఘనంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంట్







**కల్వకుర్తి,మే 19,నవభూమిన్యూస్ కల్వకుర్తి:**క్రికెట్ కీ!!శే!! శ్రీ రెడ్డి నర్సింహా రెడ్డిస్మారక క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది.కీ!!శే!! శ్రీ రెడ్డి నర్సింహా రెడ్డిస్మారకం సందర్బంగా కుమారులు పెద్ద రెడ్డి,కృష్ణ రెడ్డి,తిరుపతి రెడ్డి సహకారతో ఏర్పాటు చేసిన టోర్నమెంట్ కు 4టీం లు పాల్గొన్నాయి. టోర్నమెంట్ లో మొదటి బహుమతి సాయి టీం 10,016/-వేలు,మల్లేష్ టీం రెండవ బహుమతి 7016/-వేలు మరియు క్రీడాకారులలో ఉత్తేజం నింపడం కొరకు రెండు క్రికెట్ చెట్లకు 10,000/-వేలు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డిఅందజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారుల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించి స్నేహభావంతో ముందుకు సాగాలన్నారు. యువత సమాజ హితం కోసం రాజకీయ రంగంలోకి అడుగు వేయాలన్నారు. యువకుల పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాడ్గుల మండల %దీ=నా% పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి,%ఙూాజూ% చైర్మన్ తిరుమల్ రెడ్డి,మాడ్గుల మాజీ సర్పంచ్ జంగయ్య గౌడ్,మాజీ సర్పంచులు మాలతీ కృష్ణ రెడ్డి,యాదిరెడ్డి,వెల్దండా మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, కలకొండ మాజీ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య గౌడ్,తిరుపతి రెడ్డి,రామాంజనేయులు,కట్ట జంగయ్య,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు..







**కల్వకుర్తి,మే 19,నవభూమిన్యూస్ :**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్చాలలో గత 15 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ లో ఘనంగా ముగింపు వేడుకలు నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ ఏడాది ఎంపిక చేసిన పాఠశాలలలో వేసవి సెలవులలో సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరిగింది. దీంట్లో భాగంగానే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్చాలలో 100 మంది విద్యార్థులతో సమ్మర్ క్యాంప్ ప్రారంభం కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ వి సి హెచ్ వెంకటరమణ తెలిపారు. ఈ క్యాంపులో విద్యార్థిని విద్యార్థులకు బేసిక్ మ్యాథమెటిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్ ,డ్రాయింగ్, డాన్స్, స్పోర్ట్స్ ,కరాటే ,పేపర్ క్రాఫ్ట్, కుట్లు అల్లికలు వంటి వాటిలో శిక్షణ ఇవ్వడం జరిగిందని ఈ 15 రోజుల్లో విద్యార్థిని విద్యార్థులు ప్రోత్సాహంగా పాల్గొని క్యాంపును విజయవంతం చేయడం జరిగిందనీ వేసవిలో విద్యార్థులకు ఆటవిడుపుగా ఈ క్యాంపు విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయడానికి ఉపయోగపడిందని మార్చాల పాఠశాల సమ్మర్ క్యాంపుకు సెలక్ట్ కావడం సంతోషదాయకమని గ్రామ విద్యార్థిని విద్యార్థులు వేసవిలో ఈ క్యాంపును సద్వినియోగం చేసుకున్నారని , ఈ సంవత్సరం %౦౦౩% ఫలితాలలో ఈ పాఠశాల కల్వకుర్తి డివిజన్లోనే ముందుండడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులని అభినందించారు. ప్రతి సంవత్సరం క్యాంపు నిర్వహించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన డ్యాన్సులు ఆకట్టుకున్నాయి. 15 రోజుల్లో వివిధ అంశాల్లో విద్యార్థులు చేసినటువంటి అంశాలను ప్రదర్శించడం జరిగింది. విద్యార్థులు కూడా క్యాంపులో చాలా సంతోషంగా గడిపామని అనేక విషయాలు తెలుసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంతోష మల్లేష్, గ్రామ యువకులు యూసుఫ్ బాబా,గణేష్ ,ఉపాధ్యాయులు నారాయణ గౌడ్, మనసూర్, యాదయ్య గౌడ్,పాండు, డాన్స్ మాస్టర్ రాజు మాధురి మరియు హేమ విద్యార్థుల విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు..




# దళితుల పట్ల మాట్లాడితే పుట్ట మధుపై విమర్శలా...!


◆ కాటారం బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రామిళ్ళ కిరణ్



**కాటారం,మే 19 నవభూమి ప్రతినిధి:**దళిత యువ ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు అవమానం జరిగితే దళితులుగా ప్రభుత్వాన్ని,ప్రభుత్వ అధికారులను నిలదీయాల్సింది పోయి పుట్ట మధు మీద కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని కాటారం బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ అన్నాడు.ఈసంధర్భంగా కాటారంలో రామిళ్ల కిరణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యంలో ఒక ఎంపీగా గెలిచిన వ్యక్తికి మంథని నియోజకవర్గంలో ప్రోటోకాల్ ఇవ్వకుండా అవమానాలకు గురి చేస్తుంటే కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళిత నాయకుల కు కనీసం ఎందుకు ప్రోటోకాల్ ఇవ్వడం లేదు అని అడిగే స్వాతంత్రం లేదంటే ఈ నియోజక వర్గంలో రాజ్యాంగం ఎంత వర్ధిల్లుతుందో అర్థం చేసు కోవచ్చు అని అన్నారు.పుట్ట మధు మీద కుట్ర పూరితంగా ఎన్ని ఆరోపణలు చేసినా అవి ఆరోపణల గానే మిగిలి పోయాయి తప్ప ఒక్కటి కూడా నిరూపించ లేక పోయారని,కానీ ప్రజలను నమ్మించి పుట్ట మధు మీద అబద్ధాలు ప్రచారం చేయడం మాత్రం సక్సెస్ అయ్యారు అని పేర్కొన్నాడు.మా కాంగ్రెస్ పార్టీ ఎంపీ గురించి మీకెందుకు అని అడుగుతున్నా కాంగ్రెస్ నాయకులకు బుద్ధి ఉందా మంథని నియోజక వర్గంలో భారత రాజ్యాంగం ఖూనీ అవుతుంటే చూడలేక బిఆర్ఎస్ పార్టీ పక్షాన దళిత ఎంపీకి మద్దతుగా మాట్లాడితే హర్షించాల్సింది పోయి విమర్శలు చేస్తున్నారంటే మీ బానిసత్వం ఎలా ఉందో అర్థం అవుతుందన్నారు.మేము ఒకటే చెప్పుతున్నాం మా నాయకుడు పుట్ట మధు మంథని నియోజక వర్గంలో బహుజనులు అవమాన పడితే పార్టీలు చూడరు వాళ్ల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారు అన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాం అని అన్నారు.ఇప్పటికైనా మీకు నిజంగా శ్రీధర్ బాబు స్వతంత్రం అనేది ఇస్తే భారత రాజ్యాంగం ను గౌరవిస్తే ఎంపీ గడ్డం వంశీకృష్ణ ను మంథని నియోజకవర్గంలో గౌరవించాలని చెప్పండి అంతే గాని హక్కుల కోసం మాట్లాడే పుట్ట మధు లాంటి వాళ్లపై విమర్శలు చేస్తే ఈ సమాజం హర్షించదని అన్నారు.గత ఎన్నికల్లో శ్రీధర్ బాబుకు 31380 వేల ఓట్లు మెజారిటీ వస్తే గడ్డం వంశీకృష్ణకు 55 వేల పైచిలుకు ఓట్లు పడ్డాయి అంటే ఈ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీలో శ్రీధర్ బాబు కన్నా గడ్డం వంశీకృష్ణ కే ప్రాధాన్యం ఇచ్చారు అని అర్థమవుతుందని పేర్కొన్నాడు.ఇప్పటికైనా మంథని నియోజక వర్గంలో దళితులను గౌరవించడం నేర్చు కోవాలని,లేదంటే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరు కోదని, ఎక్కడ దళితునికి అవమానం జరిగిన ప్రశ్నిస్తుందని కాటారం బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్ డిమాండ్ చేశాడు.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో రుసుముల పట్టిక ప్రదర్శన తప్పనిసరి

◆ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్





**మహబూబాబాద్ టౌన్, మే 19, నవభూమి ప్రతినిధి:**ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి మేనేజ్‌మెంట్ తమ ఆసుపత్రిలో అందించే సేవలకు సంబంధించిన రుసుముల పట్టికను ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ స్పష్టంగా కనిపించే విధంగా ఆసుపత్రి ఆవరణలో ప్రదర్శించాల్సిందేనని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ పేర్కొన్నారు.సోమవారం ఆయన ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్%-%2010 నిబంధనలను పాటిస్తూ సేవల కోసం వసూలు చేసే రుసుములను నిర్ణయించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ పరికరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించి పర్యావరణ నియంత్రణ మండలి (పోల్యూషన్ కంట్రోల్ బోర్డు) నుంచి మంజూరైన సర్టిఫికెట్లను పొందాలని, వీటిని ఆసుపత్రి ఆవరణలో కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు.క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నిబంధనలను ఉల్లంఘించిన ఆసుపత్రులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం, అవసరమైతే వారి అనుమతి పత్రాలు రద్దు చేయడం లేదా అపరాధ రుసుములు విధించడం జరుగుతుందని హెచ్చరించారు.ఇంకా మాట్లాడుతూ, స్కానింగ్ సెంటర్లలో గర్భవతులకు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడమంటే నేరమని, అలాంటి పరీక్షలు చేయడానికి కేవలం అర్హత ఉన్న రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్టులే స్కానింగ్ చేయాలన్నారు. అలాగే, ప్రతి స్కానింగ్ గదిలో, వేచి ఉండే హాలులో ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డును తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఫామ్%-%ఎఫ్ ఫారాలు ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సమర్పించాలని, వాటిని అదే రోజు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు.ఈ తనిఖీల కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెచ్‌ఈఓ లోక్య, ఎల్‌డి కంప్యూటర్ లు అరుణ్ మనోహర్, సిసి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల మధ్య తగాదాలు పెట్టిస్తే సహించేది లేదు

◆ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం చైర్మన్ దండు రమేష్



**కాటారం,మే 19 నవభూమి ప్రతినిధి:**కాంగ్రెస్ పార్టీ లో ఉన్న దళితుల మధ్య తగాదాలు పెట్టించే ప్రయత్నం చేసే నాయకులను సహించేది లేదని, తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర లోనే ఉన్నాయని జిల్లా దళిత విభాగం చైర్మన్ దండు రమేష్ డిమాండ్ చేశాడు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు ప్రోటో కాల్ విషయంలో నిజంగా అవమానం జరిగితే పార్లమెంటు ప్రివిలేజీ ఎథిక్స్ కమిటీకి లేదా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేయాలి కాని,ఇక్కడ పుట్ట మదుకు,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు వంశీ పిర్యాదు చేసినట్టు బట్టలు చించుకుంటున్నారు ఎందుకో అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్ణయం మేరకు కట్టుబడి ఎంపీ ఎన్నికల్లో గడ్డం వంశీ కృష్ణ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి గెలిపించింది దుద్దిళ్ల శ్రీధర్ బాబు,శ్రీను బాబు లు కాదా అని గుర్తు చేశారు. వారి ఆదేశాలతో మంథని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు వంశీ గెలుపు కోసం అహర్నిశలు కష్ట పడ్డ విషయం మర్చి పోయారా అని ప్రశ్నించారు.ఎంపీ వంశీ కృష్ణ వాళ్ళ పెద్ద నాన్న నియోజకవర్గం బెల్లంపల్లి లో 21000 వేల మెజారిటీ,వాళ్ళ నాన్న నియోజకవర్గం చెన్నూరు లో 24000 మెజారిటీ మాత్రమే వస్తే మంథని నియోజక వర్గంలో శ్రీధర్ బాబు,శ్రీను బాబు ల భరోసాతో 53000 వేల అత్యధిక మెజారిటీ ఇచ్చి వంశీ విజయంలో ప్రధాన భూమిక పోషించిన ఘనత శ్రీధర్ బాబు, శ్రీను బాబు లది కాదా అని ప్రశ్నించారు.మంథని నియోజక వర్గంలోని బిఆర్ఎస్ పార్టీ కి చెందిన నాయకులకు,కార్య కర్తలకు గడ్డం వంశీ విషయంలో గజ్జి కి లేని దురద జాలిమ్ లోషన్ కు ఎందుకూ అన్న ట్టుగా ఉందని అన్నారు. బహుజనవాదం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం అని పెద్దపెద్ద పదాలు పలికే నాయకులు మీకు రాజ్యాంగం మీద నిజంగా గౌరవమే ఉంటే మీరు అధికారంలో ఉన్నప్పుడు జరిగిన వామన్ రావు, నాగమణి అద్వకేట్స్ దంపతుల హత్యల కేసులో ఎందుకు పారిపోయారు అని డిమాండ్ చేశారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ కు ప్రోటోకాల్ వివాదం యాడ్ ఏజెన్సీ పొరపాటు వల్ల జరిగిందని దాన్ని సరి చేసి వివాదం సద్దు మనిగిన విషయం మర్చి పోయారా అని పేర్కొన్నారు.మంథని నియోజక వర్గంలో దళితులు,గిరిజనులు,బిసిలు, మైనారిటీల పట్ల మీలాగా కపట (డూప్) ప్రేమ కాకుండా బహుజనులంటే దుద్దిళ్ల కుటుంబానికి మొదటి నుండి ఎనలేని గౌరవ మర్యాదలు ఉన్నాయన్నారు.అందుకే దుద్దిళ్ల హయాంలో మంథని నియోజకవర్గంలో బహుజనులు ఆత్మ గౌరవంతో ధైర్యంగా భద్రతతో ప్రశాంతంగా జీవిస్తున్నారంటే అందుకు కారణం దుద్దిళ్ల కుటుంభం మాత్రమే అని అన్నారు.కనుక మీ డూప్ బహుజన వాదం,పసలేని ఆరోపనలు అన్నీ మీ వ్యక్తిగతం,మీ స్వార్ధ పూరిత రాజకీయ లబ్ది కోసం మాత్రమేనని,మీ మాటలను తీవ్రంగా ఖండిస్తూ ఇకనైనా మా పార్టీ అంతర్గత విషయాల పై మీరు మీ పార్టీ నాయకులు కార్యకర్తలు అరిసి పెడబొబ్బలు పెట్టి బట్టలు చింపుకొని మా కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళితుల మధ్య తగాదాలు పెట్టించ వద్దని,మీ పద్ధతి మార్చుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం చైర్మన్ దండు రమేష్ డిమాండ్ చేశాడు.

## బిఆర్ఎస్ పార్టీకి,ఎంపీ వంశీకృష్ణకు

# ఉన్న సంబంధమేంటి ప్రజలకు చెప్పాలి

◆ పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు,బిఆర్ఎస్ నాయకులు చేసిన అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

◆ కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూపెల్లి రాజు



**కాటారం,మే 19 నవభూమి ప్రతినిధి:**పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ప్రోటోకాల్ అంశంపై ఆదివారం రోజున పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు,టిఆర్ఎస్ నాయకులు చేసిన అసత్య ఆరోపణలను కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సంధర్భంగా సోమవారం రోజున మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుడు భూపెల్లి రాజు మాట్లాడుతూ..ఆదివారం రోజున పెద్దపల్లి మాజీ మాజీ జెడ్పీ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు పుట్ట మధు చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం అని పేర్కొన్నాడు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు టిఆర్ఎస్ పార్టీకి సంబంధం ఏంటని ప్రతిసారి గడ్డం వంశి కి మద్దతుగా రావడానికి కారణాలేంటో ప్రజలకు తెలియపర్చాలే అని డిమాండ్ చేశారు. ఫ్లెక్సీ లలో ఫోటో పెట్టే విషయాలలో సంబంధిత అధికారులకు సంబంధం ఉంటుంది, మంత్రులకు సంబంధం ఏంటని,రాజకీయ లబ్ధి పొందడానికి ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నాడు.రాజకీయ లబ్ధి కోసమే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని,గడిచిన గత పది సంవత్సరాల కాలంలోనే దళితులకు నిజమైన అన్యాయం జరిగిందని తెలిపాడు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిని పదవి కాలం మొత్తం రాజకీయ వివక్షకు గురైందని ఫ్లెక్సీ లలో ఫోటో పెట్టకుండా అధికారిక కార్య క్రమాలకు పిలవకుండా మూడు మండలాలకే పరిమితం చేయడం జరిగింది నిజం కాదా అని ప్రశ్నించారు.ఈ విషయం గురించి ఆ రోజున పెద్దలందరూ నోరు మూసుకొని ఉన్నారు తప్ప ఎవరు మాట్లాడలేదు ఎందుకు అని ప్రశ్నించాడు. అది దళితులకు జరిగిన అన్యాయం కాదా,ఎంపీ గడ్డం వంశి గెలిచిన నాటి నుండి ఏ కార్యకర్తకు అందుబాటులో లేడని,మంథని నియోజక వర్గం పర్యటనలో భాగంగా ఏ ఒక్క కార్యకర్త కూడా ఇంటిమేషన్ లేకుండా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ను వెంబడేసుకుని వెళ్లడం జరిగిందని,ఇది దేనికి సంకేతం అని పేర్కొన్నాడు.ఎంపీ గడ్డం వంశీకి అన్యాయం జరుగుతే వంశి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలియజేయాలి, కానీ టిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఎందుకు చెప్తున్నాడని, ముమ్మాటికి ఇది కుట్ర గానే భావిస్తూ కాంగ్రెస్ పార్టీని బదునాం చేయడానికి టిఆర్ఎస్ పార్టీ,గడ్డం వంశీకృష్ణ కుటిల రాజకీయం,ఎత్తుగడలను ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు.ఇప్పటి కైనా ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు టిఆర్ఎస్ పార్టీకి ఉన్న సంబంధ మేమిటో ప్రజలకు చెప్పాలని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

## తోటి విలేకరుకు పరామర్శ



**మంగపేట, మే 19(నవ భూమి):**మంగపేట మండలం తిమ్మంపేటకు చెంది న తెలంగాణం రిపో ర్టర్ బోడ ప్రవీణ్ తం డ్రి అనారోగ్యంతో మృతి చెందాగా సోమవారం నిర్వహిం చిన 5వ రోజు కార్య క్రమంకు మంగపేట వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం విలేకరులు హాజరై రిపోర్టర్ ప్రవీణ్ ను పరామ ర్శించి మనో ధైర్యం కల్పించి మృతుని చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పోలసాని శ్రీనివాస్ రెడ్డి, జానపట్ల జయరాజు, ఉగ్గుమల్ల గణేష్, గడ్డం ప్రశాంత్,బోడ ప్రవీణ్ ఉన్నారు.

## వీరనారి ఐలమ్మ నగర్ మూడవ విడత ఇందిరమ్మ ఇండ్లకు వసతి కల్పించ గలరు


**జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌కు సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేత**



**జనగామ నవభూమి మే 19:** పట్టణంలోనివీరనారిఐలమ్మనగర్(మూడవ విడతఇందిరమ్మ)కాలనీలో పేదలు నిర్మించు కున్న ఇండ్లకు ఇంటినెంబర్లతో పాటు మౌలిక వసతులైన కరెంటు మంచినీరు రోడ్లు వీధి లైట్లు ఇప్పించాలని కోరుతూ సోమవారం జిల్లాఅదనపుకలెక్టర్ స్థానికసంస్థలు పింకేశ్ కుమార్కు సిపిఎంపట్టణకమిటీఆధ్వర్యంలో మెమోరాండం కలెక్టరేట్ కార్యాలయంలో ఇవ్వడంజరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్ చాకలి ఐలమ్మ నగర్ ఇండ్ల పోరాట కమిటీ అధ్యక్షులు కళ్యాణం లింగం కమిటీ నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించినా ఎమ్మెల్యే

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి.**




**పాలకుర్తి నవభూమి మే 19 :**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ చిట్యాల యాకయ్య కుమారుడు చిట్యాల రఘు-రవళి దంపతులను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వివాహా అనంతరం సోమవారం తమ స్వగృహానికి వెళ్లి సాంప్రదాయ బద్దంగా,అక్షింతలు వేసి ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి మాట్లాడుతూ.. నూతన దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండిపోవాలని కోరుకుంటున్నాను అని, కుటుంబ బంధాలు, విలువలు అనే అంశాలు మన సంస్కృతి ప్రాతినిధ్యం వహిస్తాయి అని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మాజీ సర్పంచ్ యాకంత రావు, స్థానిక నేతలు, మీడియా ప్రతినిధులు, సన్నిహితులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక ఆశీర్వాదం

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ**

**పాలకుర్తి నవభూమి మే 18 :**జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కారుపోతుల విజయకుమార్ వివాహం పాలకుర్తి మండలకేంద్రంలోని మాంగళ్య గార్డెన్ లో జరుగగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో పాలకుర్తి అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ ధరావత్ రాజేష్ నాయక్, దేవరుప్పుల మండల యూత్ ప్రెసిడెంట్ పులిగిళ్ళ వెంకన్న యాదవ్ ,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ,లోడంగి అశోక్ యాదవ్ తోటకూరి సంతోష్ యాదవ్ ,మాసంపల్లి సాత్విక్ కాసాని వినయ్ కుమార్ యాదవ్ ఆకుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# న్యాయశాఖ ఉద్యోగి మృతికి సంతాపం

**కొత్తగూడెం మే 19 నవభూమి ప్రతినిధి:**కొత్తగూడెం న్యాయస్థానంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్. రుక్మిణి ఆదివారం అకాల మరణం పొందారని, ఆమె మృతికి సంతాపంగా సోమవారం మధ్యాహ్నం కొత్తగూడెం న్యాయశాఖ ఉద్యోగ సంఘు ఆధ్వర్యంలో, జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్లో సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాన జిల్లా న్యాయమూర్తి పి. వసంత్ మాట్లాడుతూ రుక్మిణి ప్రారంభం నుంచి ఎంతో సౌమ్యంగా, మర్యాదగా ఉండేవారు. ఎవరినీ బాధ పెట్టకుండా, క్రమశిక్షణతో తన పనిని నిబద్ధతతో చేసుకునేవారు. వారి కుటుంబంతో నాకు మంచి పరిచయం ఉంది. ఆమె మృతి వారి కుటుంబానికి తీరని లోటు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి మనస్ఫూర్తిగా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారం కార్యదర్శి ఎం. రాజేందర్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ బార్ తరఫున ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. అలాగే బార్ ఉపాధ్యక్షులు జే. గోపికృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, న్యాయశాఖ ఉద్యోగులు రామ శెట్టి రమేష్, లగడపాటి సురేష్, నిమ్మల మల్లికార్జున, దీకొండ రవికుమార్ మరియు కోర్టు



సిబ్బంది నరేష్, ప్రమీల, మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు. అంతిమంగా, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, సభలోని ప్రతి ఒక్కరు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

## భారత సైనికుల వెంటే మేముసైతం అంటూ, జై జవాన్ అంటూ ర్యాలీ





**జనగామ నవభూమి ప్రతినిది మే 19 :**ఆపరేషన్ సింధూర్లో ప్రాణాలను ఫణంగా పెట్టి దేశాన్ని కాపాడిన సైనికుల వెంటే మేము సైతం అంటూ సోమవారం నిర్వహించిన తిరంగాయాత్ర ర్యాలీలో ఎంపీ ఈటల.రాజేందర్ ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు.ఆపరేషన్ సిందూర్ విజయం త్రివిధదళాల సేవలకుకృతజ్ఞతగా గ్భారత్ మాతాకీ జై. వందేమాతరం అంటూ కులమతాలు పార్టీలకి అతీతంగా జనగామ రైల్వే స్టేషన్ నుంచి బస్టాండ్ వరకు నిర్వ హించిన భారీ ర్యాలీలో ప్రజలు నాయకులు అభిమానులు శ్రేయోబిలాషులు, మహిళలుపెద్దఎత్తున పాల్గొని విజయవ%శీ%తం చేశారు.

# పాలకుర్తి రైతు వేదికలో జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**పాలకుర్తి నవభూమి మే 19 :**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి,జీలుగు (పచ్చిరొట్ట పైరు) విత్తనాలను సబ్సిడీపై రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.పచ్చిరొట్ట పంటల సాగు ద్వారా నేల నాణ్యత మెరుగవుతుంది.ఇవి పోషక విలువలతో కూడిన ఆహారధాన్యాలుగా ఉపయోగపడతాయి.రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు పొందేలా ఈ విత్తనాలను సబ్సిడీతో అందిస్తున్నాం. ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి అని అన్నారు.ముఖ్యంగా పచ్చిరొట్ట పంటలు (జీలుగు వంటి వాటి) సాగుతో నేల ఉరుగుజ్జుపడుతుంది, మన్నెం ఫలవంతంగా మారుతుంది.ఇదొక ఆహార భద్రతా పంటగా కూడా పనిచేస్తుంది.అందుకే ప్రభుత్వం ప్రత్యేక సబ్సిడీతో ఈ విత్తనాలను అందిస్తోంది.ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని పేర్కొన్నారు.మరింతగా, రైతులకు పంటల తక్కువ పెట్టుబడి, ఎక్కువ లాభాలపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వం అనేక పథకాలను తీసుకువస్తోందని, వాటిని గ్రామస్థాయిలో ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.పంటల విస్తరణ, సమర్థవంతమైన సాగు పద్ధతులు, నీటి వినియోగంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు తోడుగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, పార్టీ సీనియర్ నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. అనంతరం రైతులకు జీలుగు విత్తనాల సాగుపై సాంకేతిక మార్గదర్శకాలను అధికారులు అందజేశారు.

# శ్లోక జ్ఞానానికి స్వర్ణ పతకం

## గరిడేపల్లి ముద్దుబిడ్డకు అరుదైన గౌరవం

**గరిడేపల్లి-నవభూమి :**శ్రద్ధ వున్నదే శ్రేయస్సు శ్రమించినదే విజయ మకుటం" అనే సామెతకు జీవింత సాక్ష్యంగా నిలిచింది గరిడేపల్లి గ్రామానికి చెందిన ముద్దుబిడ్డ పోలిశెట్టి లక్ష్మి. మైసూరు నగరంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన సచ్చిదానంద ఆశ్రమంలో నిర్వహించబడిన పరీక్షలో భగవద్గీత పారాయణ స్పర్ధలో 780 శ్లోకాలను అర్థంతో పాటు స్పష్టతగా, భావప్రకాశంగా చదివి ఉత్తమ శ్రేణి గా ప్రథమ స్థానంలో గెలిచారు. సచ్చితానంద స్వామి చేతులు మీదుగా గోల్డ్ మెడల్ ను, సర్టిఫికెట్ను పొందారు.పరమపవిత్రమైన గీతా గ్రంథాన్ని కంఠస్థం చేయడమంటే మానసిక స్థైర్యం, ఆధ్యాత్మికత, శ్రద్ధ, అనురక్తి కలయిక చేయడమే. సమాజంలో నలుగురికీ ఆదర్శంగా నిలిచిన లక్ష్మి ఆమె భర్త పోలిశెట్టి శ్రీనివాస్ ప్రోత్సాహం, తోడ్పాటు ఈ సాధనకు అగ్ర స్థాయిగా నిలిచింది.లక్ష్మి కీర్తిశేషులు పోలిశెట్టి లక్ష్మీనరసయ్య స్వరాజ్యం దంపతుల కోడలు లక్ష్మి ఆదర్శమైన కుటుంబానికి చెందినవారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యువత భగవద్గీత వైభవాన్ని తెలుసుకోవాలని సూచించారు.



# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**జనగామ నవభూమి మే 19 :**ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్కుమార్,(రెవెన్యూ) రోహిత్ సింగ్లతో కలిసి కలెక్టర్ 69 అర్జీలను ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ,ప్రజాసమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.కామారెడ్డిగూడెం గ్రామం, దేవరుప్పుల మండలానికి చెందిన నాగిడి మల్లారెడ్డి ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ హైదరాబాదుకి వెళ్లారని, ఆట్టి సమయంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేయడం జరిగిందని ఇంట్లో లేని కారణంగాఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం కుదరదన్నారని, 1-30 గుంటల భూమి ఉందని, మళ్ళీ సర్వే చేసి, ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయ గలరనిమనవిచేస్తూదరఖాస్తుచేసుకున్నారు.మాణిక్యపురం గ్రామం, లింగాల ఘనపురం మండలానికి చెందిన ఆర్.మమత, నిరుపేద కుటుంబమని శిథిలావస్థలోని పెంకుటింట్లో నివాసం ఉంటున్నానని, కావున ఇందిరమ్మ ఇల్లుమంజూరు ఇప్పించుట కొరకుదరఖాస్తు చేసియున్నారు. ఖిలాషాపూర్ గ్రామం, రఘునాథపల్లి మండలానికి చెందిన జట్టి వెంకటయ్య వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాడని 4.5 ఎకరాల వ్యవసాయ భూమికి దారి లేక ఇబ్బంది పడుతున్నానని కాబట్టి ఈసమస్యకు పరిష్కారం చూపగలరని ప్రార్థిస్తూ ఆర్జీ ద్వారా కోరారు.సాల్వాపూర్ గ్రామం బచ్చన్నపేట మండలానికి చెందిన గీస పోశమ్మ వృద్ధాప్య పింఛను మంజూరు చేసినారని ఒకఎకరంభూమిఉందనిపింఛను ఇవ్వలేదని మంజూరు చేయుట కోరుతూ వినతిపత్రం సమర్పించనైనది.మరిగడి పరిధిలోని టాక్యతండా గ్రామం,



జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ మండలానికి చెందిన రామావత్ శంకర్, ఊరిలో మిషన్ భగీరథ (రక్షిత మంచినీటి సరఫరా)ద్వారా నీరురావడం లేదని ఎవరూ కూడా పట్టించుకోవడంలేదని తండాకు నీరు అందించుటకు దరఖాస్తును సమర్పించి నారు.అదేవిధంగా ప్రజలనుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధితతహసీల్దార్లతోవీడియోకాన్ఫరెన్స్ ద్వారాసమీక్షించిఅప్పటికప్పుడుదరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశంచేశారు.ఈసందర్భంగామండలాలస్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, పెండింగ్ లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలనిఆదేశించారు. ఈప్రజావాణిలో జనగామ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్‌డిఓ వసంత, డిఏఓ రామారావు నాయక్, డీసీఎస్ఓ సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వివిధశాఖల జిల్లాఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ దరఖాస్తుల సర్వే,

# మార్కింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

◆ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి :జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి మే 19 :**ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ దరఖాస్తుల సర్వే, మార్కింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానికసంస్థలు)పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశ%శీ% నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో 90 శాతం ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ పూర్తయిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈపథకానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని మిగిలిన పెండింగ్ సర్వేప్రక్రియనువేగవంతం చేయాలన్నారు.అలాగే పరిశీలన చేసిన దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్లో త్వరగా నమోదు చేయాలని, పైలట్ మండలాల కింద 12 గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మఇళ్ల పెండింగ్ మార్కింగ్రప్రక్రియలో వేగం పెంచాలని ఇందిరమ్మఇళ్ల నిర్మాణంలో బేస్మెంట్ పూర్తైన వాటికి నగదు చెల్లింపుల్లో కూడా రాష్ట్రస్థాయిలో జిల్లాఉన్నతస్థానంలో ఉందన్నారు.అలాగే రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల కింద ఉప కులాల వారీగా అర్హులను ఎంపిక చేసేందుకు గాను క్షుణ్ణంగా దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు.అదే విధంగా జిల్లాలో ధాన్యంకొనుగోళ్లు సజావుగాజరుగు తోందని ఇంకా 20 శాతం ధాన్యం కొనుగోలు మిగిలి ఉందని అందుకు సంబంధించిన కొనుగోళ్లు మొత్తం పూర్యయే వరకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.సన్న బియ్యం పంపిణీ కేంద్రాలను రేషన్ దుకాణాలు, చౌక



ధరల దుకాణాలను తహసీల్దార్లు,మండల ప్రత్యేక అధికారులు సందర్శించి, పర్యవేక్షించాలని అన్నారు.తాగునీటిసరఫరాలో వేసవి కార్యా చరణ ప్రణాళికను సక్రమంగా అమలు చేయాలని,అందుకనుగుణంగా ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని, ఎక్కడా కూడా మంచి నీటికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.ఎరువుల దుకాణాలను తహసీల్దార్లు, ఏఈఓలు, ఎంఏఓలు, మండల ప్రత్యేక అధికారులు సందర్శించి, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, జిల్లాకు సరిపడావిత్తనాలు వచ్చాయన్నారు విత్తనాల కొరత రాకుండా, నాణ్యమైన విత్తనాల క్రయవిక్రయాలు జరిగేలా చూడాలని, ప్రతి దుకాణంలో ధరల పట్టిక బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఈసమీక్ష సమావేశంలో జనగామ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఘనపూర్ (స్టేషన్)స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్‌డిఓ వసంత, డిఏఓ రామారావు నాయక్, డీసీఎస్ఓ సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఉపాధ్యాయులకు

# 5 రోజులపాటు వివిధ అంశాలపై శిక్షణ తరగతులు

◆ ఏర్పాట్లను పరిశీలించిన మండల విద్యాధికారులు



**మిర్యాలగూడ నవభూమి, మే 19:-**రాష్ట్ర ప్రభుత్వం వేసవికాలంలోనేఉపాధ్యాయులకు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు గాను రిసోర్స్ పర్సన్లను నియమించి వారికి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు ఇవ్వవలసిన శిక్షణ అంశాలపై ఇటీవల శిక్షణ ఇచ్చారు. ప్రతి మండలం నుంచి వివిధ అంశాల వారిగా శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లు ( ఆర్పీలు) ఈ నెల 20 నుంచి 24 వరకు జరిగే శిక్షణ తరగతులు ఆయా మండలాల వారిగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు (ఎస్జిటి)లకు ఇవ్వనున్నారు. మిర్యాలగూడ పట్టణ, మండలంలోని ఉపాధ్యాయులకు మిర్యాలగూడ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. దామరచర్ల మండలం, అడవిదేవులపల్లి మండలం ఉపాధ్యాయులకు మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల శిక్షణ తరగతులను ఇచ్చేందుకు ఆయా మండలాల విద్యాధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. కంటెంట్ ఎన్ రిచ్ మెంట్ , డిజటల్ ఎడ్యుకేషన్, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, లైఫ్ స్కిల్స్, లెర్నింగ్ అవుట్ కమ్స్ అనే అంశాలపై ఉపాధ్యాయులకు సమగ్రంగా శిక్షణ తరగతుల ద్వారా అవగాహన కల్పించనున్నారు. ప్రతీరోజు ఉదయం 9.30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు శిక్షణతరగతులు నిర్వహించనున్నారు.



పాఠశాలలను బలోపేతం చేసేందుకుగాను జూన్ 6 నుండి 19 వరకు బడిబాటను నిర్వహించి వచ్చే విద్యా సంవత్సరానికి నమోదు పెంచడానికి కృషి చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు విధిగా శిక్షణ తరగతులలో పాల్గొనే విధంగా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఉపాధ్యాయులు ఎవరైనా గైర్హాజరయితే చర్యలు తప్పవని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల శిక్షణ ఇచ్చే కేంద్రాల వద్ద ఎంఇఓలు ఏర్పాట్లను పరిశీలించి వివిధ సబ్జెక్టుల రిసోర్స్ పర్సన్ సన్నాహక సమావేశాలను నిర్వహించారు. శిక్షణ తరగతులకు హాజరయ్యే ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించనున్నారు. జడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో మిర్యాలగూడ మండల విద్యాధికారి ఎల్.బాలునాయక్ రిసోర్స్ పర్సన్స్ గులాం అహ్మద్, మక్బూల్ అహ్మద్, మచ్చ రఘు, సాగరయ్య, సైదిరెడ్డి, తులసిరాం, అంబటి శ్రీను, శ్రీనివాస్ రెడ్డిల సమావేశం నిర్వహించి శిక్షణ తరగతులు హాజరై ఉపాధ్యాయులకు వసతులు, సౌకర్యాలు కల్పించాలన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల విద్యాధికారులు బాలాజీ నాయక్, వరలక్ష్మి ఆయా మండలాల సబ్జెక్టుల వారిగా రిసోర్స్ పర్సన్లతో సమావేశం నిర్వహించి పకడ్బందీగా శిక్షణ తరగతులను నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు.

# గిరిజనుల కోసం ప్రత్యేక పథకాలు తెచ్చిన ఘనత కాంగ్రెస్‌దే

**నాగర్ కర్నూల్,,నవభూమిన్యూస్:-** అభివృద్ధిలో పాలమూరు ఎంతో వెనకబడిందని.ఈ ప్రాంత అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.పాలమూరు బిడ్డల చెమటతోనే ప్రాజెక్టుల నిర్మాణం చేస్తున్నామని..మీరు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా ఉన్నాయని ఉద్ఘాటించారు. నల్లమల అంటే ఒకప్పుడు వెనకబడిన ప్రాంతమని,ఎవరో వచ్చి నల్లమలను అభివృద్ధి చేయాలని అనేవారే కానీ అభివృద్ధి చేయలేదని చెప్పారు.సోమవారంనాగర్ కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ మండలం మాచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు.ఈ కార్యక్రమాలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి,జూపల్లి,సీతక్క, తుమ్మల,శ్రీనివాస్ రెడ్డి,రాజనర్సింహ,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఎంపీ మల్లు రవి,అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ తదితర ఎమ్మెల్యేలు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించారు.రాష్ట్రంలో ఆదివాసీ గిరిజనుల సమగ్రాభివృద్ధికి రూపొందించిన 10 అంశాలతో నల్లమల డిక్లరేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి , మంత్రులు ఆవిష్కరించారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు రూ.119 కోట్ల రుణాలు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని తాను గర్వంగా చెప్పుకుంటానని ముఖ్యమంత్రి అన్నారు. పోడు రైతులకు బేడీలు వేసి జైలుకు పంపిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని మండిపడ్డారు.

# నకిలీ విత్తనాలమ్మితే చర్యలు తప్పవు: సీఐ చరమంద రాజు





**గరిడేపల్లి,-నవభూమి :**రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు నకిలీ విత్తనాల విక్రయంపై కఠినంగా వ్యవహరిస్తామని హుజూర్నగర్ సీఐ చరమంద రాజు హెచ్చరించారు. సోమవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలోని వరి విత్తన తయారీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలపు సాగు సీజన్ ప్రారంభానికి ముందు నుంచే ముందస్తు జాగ్రత్త చర్యలుగా విత్తన కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే చర్యలు తప్పవని, అలాంటి కంపెనీలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విత్తన తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే, చర్యలు తప్పవని హెచ్చరించారు. విత్తన తయారీదారులు రైతుల భవిష్యత్తుతో ఆడుకుంటే సహించేది లేదన్నారు. త్వరలో మరింత విస్తృతంగా తనిఖీలు చేపట్టబోతున్నామని, ప్రతి విత్తన కేంద్రాన్ని సరిచూడనున్నామని ఆయన తెలిపారు. ప్రతి వరి విత్తన రకం పై వ్యవసాయాధికారులతో సర్టిఫికేషన్ తప్పనిసరని, వ్యవసాయ అధికారుల సర్టిఫికేషన్ లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. విత్తన స్టాక్ లు, లాట్ లు, స్టాకు రిజిస్టర్లు, లైసెన్స్ లు తదితర వాటిని పరిశీలించారు. రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో గరిడేపల్లి వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్, ఎస్సై చలికంటి నరేష్, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.


# నూతన జంటకు ఎర్రబెల్లి ఆశీర్వదం

## బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి నవభూమి మే 19 :**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ కుమారుడు చిట్యాల రఘు-రవలీలవివాహ అనంతరంమాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులకు అక్షింతలు వేసి, ఆశీర్వదించి వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్,తాజా మాజీ జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కురి శ్రీనివాసరావు,తాజా మాజీ ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, ఎఫ్ఎస్సి చైర్మన్ బోబ్బాల అశోక్ రెడ్డి, గాంధీ నాయక్ జిల్లా నాయకులు, మండల నాయకులు ,యువజన నాయకులు ,సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# దేవరాంపల్లి గ్రామంలో బంగారం చోరీ



**కాటారం,మే 19 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దేవరాంపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి తెల్లవారు జామున 2.30 గంటల ప్రాంతంలో కామిడి లచ్చవ్వ (70) అను వృద్ధురాలు మూత్ర విసర్జన కై ఇంటి లోపలి నుండి బయటకు రావడంతో ఆ సమయంలో వేచి ఉన్న దుండగుడు వృద్ధురాలు మెడ పై ఉన్న 25 గ్రాముల బంగారం గొలుసును లాక్కొని వెళ్లాడు. వృద్ధురాలు కేకలు వేయడంతో ఇరుగు పొరుగు వారు వచ్చి చూసే సరికి దుండగుడు గొలుసుతో పరారయ్యాడు.చోరీ చేసిన దుండగుడు పథకం ప్రకారం ఇంట్లోకి వచ్చే కరెంటు తీగలు కట్ చేసి పక్కా ప్లాన్ తో వేచి ఉన్నాడు.సోమవారం ఉదయం కాటారం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కాటారం ప్రొబిషనరి ఎస్ఐ గీతా రాథోడ్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

# మండలంలో పలువురికి దళిత రత్న అవార్డులు

**పెన్‌పహాడ్-నవభూమి :**పెన్ పహాడ్ మండలంలోని ధూపహాడ్ గ్రామానికి చెందిన సూర్యాపేట జిల్లా టిఎంఆర్పిఎస్ అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ, ఎడవెల్లి మధు బాబు, రణపంగ శ్రవణ్ పూలే దళిత హక్కులు, ఆత్మగౌరవం కోసం కొనసాగిస్తున్న పోరాటానికి గుర్తింపుగా దళిత రత్న అవార్డు అందుకున్నారు. కత్తి ఉపేందర్ మాదిగ,ఎడవెల్లి మధు బాబు, రణపంగా శ్రావణ్ పూలే గత కొన్ని సంవత్సరాలుగా దళిత, బీసీ, ఎస్.సీ, ఎస్.టి, మైనార్టీ హక్కుల కోసం, అలాగే పేదల సంక్షేమం కోసం నిరంతర పోరాటం చేస్తున్నారు. ఆయన సేవలను, కృషిని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుతో సత్కరించింది.ఈ అవార్డును డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు సికింద్రాబాద్ పారడైజ్ లోని క్లాసిక్ గార్డెన్లో అందించారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవార్డు నా పట్ల మాత్రమే కాదు, ప్రతి పేద, మైనార్టీ, దళితుల హక్కుల కోసం పోరాడుతున్న ప్రతి ఒక్కరికీ గౌరవమని భావిస్తున్నాను రాబోయే రోజులలో మహనీయుల బాటలో నడుస్తూ ఇంకా ఎన్నో గొప్ప కార్యక్రమాలు ఉద్యమాలు చేస్తానని అన్నారు. పోరాటానికి ఒక గుర్తింపు అని పలువురు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.





# పెద్దమ్మ తల్లి సేవలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బండా ప్రకాష్..!

**పాలకుర్తి నవభూమి మే 19 :**జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని వల్మిడి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ స్వయంభు పెద్దమ్మ తల్లి ఆలయం నూతన స్థిర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తల్లి ఆశీస్సులు పొందారు.ఆలయ పరిసరాలను సందర్శించి, ఆలయ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఇది మా ప్రజల విశ్వాసానికి నిలయమైన దేవస్థానం ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులకు మా పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై తల్లి దర్శనంతో ఆధ్యాత్మికానందాన్ని పొందారు.పూజారులు వేద మంత్రోచ్చారణలతో శోభాయమానంగా ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్,తాజా మాజీ జిల్లా జెడ్పి ఫ్లోర్ లీడర్,పాలకుర్తి జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు,తాజా మాజీ ఎంపీపి నల్లా నాగిరెడ్డి,పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు కడుదుల కర్ణాకర్ రెడ్డి,మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,మాజీ సైనిక వైద్యాధికారి మాచర్ల భిక్షపతి,ఎఫ్ఎస్సి వైస్ చైర్మన్ కారుపోతుల వేణు,ఎడవెల్లి రమేష్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## వల్మీడీ పెద్దమ్మతల్లి ఉత్సవాల్లో బోనమెత్తిన ఎమ్మెల్యే

**ఆలయాల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి**

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి**



**పాలకుర్తి నవభూమి మే 19 :**జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని వల్మీడీ గ్రామంలో సోమవారం జరిగిన, పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సోమవారం పాల్గొని బోనం ఎత్తారు.పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలకు పాల్గొని పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ముదిరాజుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. వల్మీడీ గ్రామాన్ని పర్యాటక రంగంలో అభివృద్ధి చేస్తానని తెలిపారు.తెలంగాణలోని సంస్కృతి సాంప్రదాయాలకు గొప్ప ప్రాధాన్యత ఉందని అన్నారు.గ్రామదేవతలను ఆరాధించడంలో తెలంగాణ ప్రజలకే సాధ్యమన్నారు. సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మండల నాయకులు, గ్రామ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


## బాధితురాలు వైద్యానికి ఆర్థిక సహాయం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 19 :**భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రానికి చెందిన చేరాల హిందూజ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్ లో వెంటిలేటర్ పై చికిత్స పొందుతుండగా నిరుపేదలైన వారి కుటుంబానికి పెద్ద కష్టం వచ్చిందని తెలుసుకొని స్థానిక ఎస్ ఎస్ వాట్సాప్ గ్రూప్ ద్వారా బాధితురాలు స్థితిగతులు చెప్పి ఆర్థిక సాయం చేయడానికి దాతలు ముందుకు వచ్చారు సుమారుగా 66.500 పైగా రూపాయలు చేస్తారు సోమవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో సాక్షి సమరం గ్రూప్ అడ్మిన్ ఎం.ఏ షరీఫ్ , వంగూరి క్రాంతి కుమార్, చేరాల లింగస్వామి, వేముల సుమన్ గౌడ్, చేరాల కిరణ్, విక్రమ్ తదితరులు ఉన్నారు.

## చదువుతోపాటు విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి : డిఇఓ సత్యనారాయణ

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 19 :**వేసవి సెలవులను వృధా చేయకుండా విద్యార్థులు విజ్ఞానం ని పెంపొందించు కోవడం హర్షించదగ్గ విషయమని జిల్లా విద్యాధికారి సత్యనారాయణ అన్నారు. పురపాలక కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన ఈనెల ఐదు నుండి 20 వరకు నిర్వహించిన సమర్ క్యాంపు ముగింపు సమావేశం సోమవారం నిర్వహించచరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేసి అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ నేటి సమాజంలో చదువుతో పాటు విజ్ఞానం కూడా ఎంతో అవసరమని దానికి తగిన విధంగా ప్రతి విద్యార్థి తయారయ్యే విధంగా ప్రభుత్వం ప్రత్యేకంగా వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ఏర్పాటు చేసిన సమర్ క్యాంప్ లో యోగ, చిత్రలేఖనం, మాథెమాటిక్స్, కంప్యూటర్ ఎడ్యుకేషన్, డాన్స్, ఎన్ని అంశాలలో గత 15 రోజులుగా విద్యార్థులందరికీ ఉచిత వసతితో పాటు శిక్షణ అందించామని ఆయన తెలిపారు. ఇలాంటి శిక్షణ ద్వారా భవిష్యత్తులో విద్యార్థులకు తాము నచ్చిన అంశాలను ముందుకు వెళ్లేంత కు ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు శారీరక దృఢత్వంతో పాటు ఎంతో మానసిక ఉల్లాసంగా ఉంటుందని ఆయన అన్నారు. ఇలాంటి అవకాశాలు విద్యార్థులు సద్విని చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ సిహెచ్ రాధా క్యాంప్ కోఆర్డినేటర్ ఇందిరా అసిస్టెంట్ క్యాంప్ కోఆర్డినేటర్ కల్పన రిసోర్స్ పర్సన్ తదితరులు ఉన్నారు.




### ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ

# ఆధ్యాత్మికతపై లేదు

- సరస్వతి పుష్కరాలకు ప్రభుత్వం కేటాయించిన 35 కోట్లు ఓ మూలకు సరిపోవు కేంద్ర మంత్రి బండి సంజయ్
- సరస్వతి పుష్కరాలకు కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారికి చీరె సారే సమర్పణ







**కాటారం,మే 19 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని త్రివేణి సంగమంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాల కు సోమవారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ సోమవారం రోజున కుటుంబ సమేతంగా హాజరై పుష్కర స్నానం ఆచరించి,సరస్వతి అమ్మవారికి చీర సారే సమర్పించారు.అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయానికి చేరుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంధర్భంగా పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వానికి అందాల పోటీల పై ఉన్న చిత్తశుద్ధి ఆధ్యాత్మిక కార్యక్రమం అయినటువంటి సరస్వతి పుష్కరాల పై లేదని అన్నారు.అందాల పోటీలకు 300 కోట్లు ఖర్చు చేస్తే ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే సరస్వతి పుష్కరాలకు 35 కోట్లు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు.ప్రభుత్వం కేటాయించిన 35 కోట్ల నిధులు పుష్కరాల అభివృద్ధి పనులకు ఏ మూలన కూడా సరిపోవని అన్నారు.కాళేశ్వరం ఆలయానికి ఇంకొన్ని నిధులు కేటాయించి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయాన్ని ఇంకా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశాడు.తెలంగాణ రాష్ట్రంలో కాశీ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన కాళేశ్వర దేవాలయాన్ని అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చి దద్దాలని ప్రభుత్వాన్ని కోరాడు.కాళేశ్వరం కు సతీ సమేతంగా విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరణ్ ఖరే,ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. పోలీస్ వారి గౌరవ వందమాన్ని స్వీకరించారు. అనంతరం మంత్రి బండి సంజయ్ దంపతులకు పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం విచ్చేసి పుష్కర స్నానం ఆచరించడం చాలా సంతోషంగా ఉందని,ప్రాణహిత,గోదావరి,సరస్వతి ల త్రివేణి సంగమం అని,12 సంవత్సరాల కొకసారి వచ్చే ఈ పుష్కరాలకు హాజరై పుష్కర స్నానం ఆచరించడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో,అష్ట ఐశ్వర్యాలతో,ఆయు రారోగ్యాలలో ఉండాలని, వారి కష్టాలన్నీ తొలగి పోవాలని,నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశానికి మరిన్ని సేవలు అందించే లా దీవించాలని ఆ స్వామి వారిని వేడుకున్నట్లు పేర్కొన్నాడు.కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయం చాలా పవర్ ఫుల్ ఆలయమని అన్నారు.కాళేశ్వర ఆలయాన్ని అద్భుత మైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

## సరస్వతి పుష్కరాలకు రోజురోజుకు పెరుగుతున్న భక్తులు

- పెద్ద మొత్తంలో వాహనాల రాకతో ట్రాఫిక్ జామ్,నియంత్రణలో అధికారులు
- భక్తుల సందడితో రద్దీగా ఏర్పడిన కాళేశ్వరంలోని ఆలయాలు





**కాటారం,మే 19 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలకు ఐదవరోజు సోమవారం రోజున భక్తులు అధిక మొత్తంలో పుష్కర స్నానం చేసి,స్వామి వారిని దర్శించు కున్నారు.సరస్వతి పుష్కరాలకు ఐదవరోజు సోమవారం రోజున ఉదయం నుండే లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించారు.దేశం లోని వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు కాళేశ్వర క్షేత్రానికి చేరుకున్నారు. ఆదివారం రోజున ట్రాఫిక్ జామ్ కావడంతో ఎదురైనా ఇబ్బందులు మళ్ళీ పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ల ఆదేశాల మేరకు అధికారులు ట్రాఫిక్ జామ్ కాకుండా పగడ్బంధిగా ఏర్పాట్లు చేశారు.దీంతో ట్రాఫిక్ సమస్యలు లేకుండా వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం జరుగకుండా సాఫీగా రాకపోకలు జరిగాయి.ప్రాణహిత,గోదావరి నదుల అంతర్వాహినిగా ఏర్పడ్డ సరస్వతి నది తీరాన భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు.పవిత్ర స్నానాలు అనంతరం నది తీరాన ఇసుకతో శివ లింగాలను తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహాన్ని దర్శించుకుని, ఆది ముక్తేశ్వర స్వామి,శు భానందదేవిని,శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి,సరస్వతి మాత ను దర్శించుకున్నారు.ఆధ్యాత్మికతతో ఉట్టిపడుతున్న సరస్వతి పుష్కర ఘాట్ భక్తులతో కిక్కిరిసి పోయింది.భక్తుల రద్దీ ఎక్కువగా కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే,పలు శాఖల అధికారులు భక్తులకు పలు సూచనలు సలహాలు ఇస్తూ,ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పగడ్బంధీ ఏర్పాట్లు చేశారు.రాబోయే రోజుల్లో ఇంకా అధిక సంఖ్యలో భక్తులు సరస్వతి పుష్కరాలకు హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనాలు వేస్తూ,భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు.

# కామ్రేడ్ సుందరయ్య జీవితం ఆదర్శనీయం

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న. ◆ సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య.

**పాలకుర్తి నవభూమి మే 19 :**అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం దేశంలో అన్ని వర్గాల వారికి ఆదర్శమని,కమ్యూనిస్టుగా నిరాడంబర జీవితాన్ని గడిపిన మహోన్నతుడు సుందరయ్య అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు.జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సుందరయ్య గారి 40వ వర్ధంతిని పురస్కరించుకొని,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న,మండల కార్యదర్శి మాచర్ల సారయ్య కామ్రేడ్ సుందరయ్య చిత్రపటానికి సోమవారం పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సుందరయ్య జీవితం ఒక కమ్యూనిస్టులకే కాకుండా అన్ని రంగాల ప్రజలకు ఆదర్శమని ఆయన సమాజంలోని కుల వివక్షత అంటరానితనం చూసి చలించిపోయారన్నారు.అసమానతలను లేని అంతరాలు లేని సమాజం కోసం ఆయన విశేష కృషి చేశారన్నారు.ఆయన జీవితం అనేక త్యాగాలతో నిర్మితమైందని, పిల్లలు పుడితే ఉద్యమానికి దేశానికి సేవ చేయలేనని పిల్లలు పుట్టకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నారన్నారు. సుందర వెంకటరామిరెడ్డి పేరును సుందరయ్యగా మార్చుకున్న మహోన్నత వ్యక్తి అన్నారు.సుందరయ్య




అత్యంత నిరండంబర జీవితం గడిపారని అందుకు ఉదాహరణ పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లేవారని,నేటి తరానికి ఆయన జీవితం ఎంతో ఆదర్శమని అన్నారు. అంటరానితనం నిర్మూలన కోసం తన ఇంటి నుంచి 15 ఏళ్ల వయసులోనే ప్రారంభించి నెల్లూరు జిల్లాకు ఆదర్శవంతంగా నిలిచారని,తెలంగాణ సాయుధ పోరాటం జరుగుతున్న సమయంలో సుందరయ్య నిర్వహించిన పాత్ర చరిత్ర పుట్టల్లో నిలిచిపోతుందన్నారు.వారి స్ఫూర్తితో సిపిఎం శ్రేణులు పోరాటపటిమను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సోమసత్యం, ఏదునూరి మదార్, మూస్కు ఇంద్రారెడ్డి, నాయకులు కొడగాని మల్లేష్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల పన్నులు వెంటనే చెల్లించాలి

### వరంగల్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం

**కొత్తగూడెం మే 19 నవభూమి ప్రతినిధి:** జిల్లాలో ఉన్న వాహనాలన్నిటికీ పన్నులు విధిగా చెల్లించాలని వరంగల్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం అన్నారు. సోమవారం కొత్తగూడెం రవాణా శాఖ కార్యాలయ పరిశీలనకు విచ్చేసిన వరంగల్ డిప్యూటీ రవాణా శాఖ కమిషనర్ పురుషోత్తం మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు నిర్ణీత సమయంలో విధిగా పన్నులు చెల్లించాలని లేనియెడల అపరాధ రుసుము విధిస్తామని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలు విద్యా సంవత్సరం ఆరంభం నాటికి బస్సుల ఫిట్నెస్ మరియు పన్నుల చెల్లింపులు పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపల్ వాహనాలు విధిగా రోడ్డు పన్ను చెల్లించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ వాహనాలన్నింటికీ నిర్ణీత సమయంలో పన్నులు చెల్లించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి వెంకటరమణ, కొత్తగూడెం ఎంవిఐ మనోహర్, ఎంవిఐ నిర్మలారెడ్డి, భద్రాచలం ఎంవిఐ వెంకట పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## సుందరయ్య నివాళులర్పించిన ఎంసిపిఐయు నాయకులు



**మిర్యాలగూడ నవభూమి మే 19:-** దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పీడిత ప్రజల ఆశాజ్యోతి, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట రథసారధి పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య విగ్రహానికి సోమవారం ఎంసిపిఐయు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శమన్నారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశి ఎఐఎఫ్డివై జిల్లా కార్యదర్శి వస్కుల కిరణ్ పాల్గొన్నారు.

## న్యాయశాఖ ఉద్యోగి మృతికి సంతాపం





**కొత్తగూడెం మే 19 నవభూమి ప్రతినిధి:**కొత్తగూడెం న్యాయస్థానంలో ఫీల్డ్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న ఆర్. రుక్మిణి ఆదివారం అకాల మరణం పొందారని, ఆమె మృతికి సంతాపంగా సోమవారం మధ్యాహ్నం కొత్తగూడెం న్యాయశాఖ ఉద్యోగ సంఘ ఆధ్వర్యంలో, జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్లో సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాన జిల్లా న్యాయమూర్తి పి. వసంత్ మాట్లాడుతూ రుక్మిణి ప్రారంభం నుంచి ఎంతో సౌమ్యంగా, మర్యాదగా ఉండేవారు. ఎవరినీ బాధ పెట్టకుండా, క్రమశిక్షణతో తన పనిని నిబద్ధతతో చేసుకునేవారు. వారి కుటుంబంతో నాకు మంచి పరిచయం ఉంది. ఆమె మృతి వారి కుటుంబానికి తీరని లోటు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి మనస్ఫూర్తిగా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారం కార్యదర్శి ఎం. రాజేందర్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ బార్ తరఫున ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. అలాగే బార్ ఉపాధ్యక్షులు జే. గోపికృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, న్యాయశాఖ ఉద్యోగులు రామ శెట్టి రమేష్, లగడపాటి సురేష్, నిమ్మల మల్లికార్జున, దీకొండ రవికుమార్ మరియు కోర్టు సిబ్బంది నరేష్, ప్రమీల, మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు. అంతిమంగా, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, సభలోని ప్రతి ఒక్కరు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## జూలురుపాడు తహశీల్దార్గా తూమాటి శ్రీనివాస్



**జూలురుపాడు, మే 19 (నవభూమి ప్రతినిధి):**మండల నూతన తహశీల్దార్ గా తూమాటి శ్రీనివాస్ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.ఎన్నికల విధుల్లో భాగంగా ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన తహశీల్దార్లు దాదాపు 18 నెలల తర్వాత తిరిగి సొంత జిల్లాకు పంపే ప్రక్రియలో భాగంగా భద్రాచలం మండలం నుంచి ఆయన వచ్చారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన తాహశీల్దార్ స్వాతి బిందు భద్రాద్రి జిల్లా కలెక్టరేట్ లో ఎల్ ఆర్ విభాగానికి బదిలీ అయ్యారు.

## వర్షం మిగిల్చిన విషాదం

**ఉమ్మడి ఖమ్మం జిల్లా-నవభూమిబ్యూరో**

: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సోమవారం కురిసిన వర్షం విషాదాన్ని మిగిల్చింది. స్వల్పంగా ఆస్తి నష్టం సంభవించింది. ఈ వర్షం కారణంగా పడిన పిడుగుల వల్ల ఇల్లెందులో ఒకరు మృతి చెందారు. కారేపల్లిలో 20 మూగ జీవాలు మృత్యువాతపడ్డాయి. అలాగే, ఇల్లెందులో ఒకరు, కారేపల్లిలో భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. వర్షం, గాలిదుమారం కారణంగా తెగిపడిన విద్యుత్ వైరు తగిలి చంద్రుగొండలో మూడు పశువులు మృతి చెందాయి. ఇక చుంచుపల్లి, ములకలపల్లి మండలాల్లో కురిసిన వర్షం వల్ల కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం పాక్షికంగా తడిసింది. వర్షం మొదలుకాగానే రైతులందరూ పరుగు పరుగున వెళ్లి ధాన్యం రాసులపై టార్పాలిన్లు కప్పి పంటను కాపాడుకునేందుకు తీవ్రంగా శ్రమించారు.

ఇల్లెందు మండలం కట్టుగూడెం గ్రామానికి చెందిన పరిటాల పుల్లయ్య(45) సోమవారం తన పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటున్న క్రమంలో వర్షం మొదలైంది. దీంతో చెట్టు పక్కన ఆగాడు. ఇంతలో ఆ సమీపంలోనే పిడుగుపడి పుల్లయ్య అక్కడికక్కడే మృతిచెందారు. ఈ భీకర శబ్దానికి.. అతడి పక్కనే ఉన్న అతడి సోదరుడు పరిటాల వెంకన్న సొమ్మసిల్లి పడిపోయాడు. స్థానికులు గుర్తించి వెంకన్నను ప్రభుత్వ వైద్యాశాలకు తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. పుల్లయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కారేపల్లి మండలం పాటిమీదిగుంపు సమీపంలో సోమవారం సాయంత్రం పిడుగుపడింది. దీంతో అక్కడే ఉన్న సుమారు 20 మూగజీవాలు మృత్యువాతపడ్డాయి. బాజుమల్లాయిగూడేనికి చెందిన మద్దెల లక్ష్మయ్య-లక్ష్మి దంపతులు తమ గొర్రెలు, మేకలను మేత కోసం పాటిమీదిగుంపు సమీపంలోకి తోలుకెళ్లారు. సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వస్తుండడంతో అక్కడే ఉన్న చెట్టు కిందకు జీవాలను తోలారు. వారు కూడా అదే చెట్టు కింద ఉన్నారు.

ఈ క్రమంలో ఆ చెట్టుకు అతి సమీపంలో పిడుగు పడింది. దీంతో చెట్టు కింద ఉన్న 17 మేకలు, 4 గొర్రెలు, ఒక పెంపుడు కుక మృతిచెందాయి. ఆ పిడుగు ధాటికి మద్దెల లక్ష్మి స్పృహతప్పి పడిపోయింది.